# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 12 ఏప్రిల్ 2025 | పేజీలు 8




బౌరంపేట్‌లో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో..పర్మిషన్ లేని నారాయణ హైస్కూల్..

# నారాయణా..! బోర్డు తీసేయ్... స్కూల్ మూసేయ్




అడ్మిషన్లు తీసుకోకండి: దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ..

- విద్యాధికారి హెచ్చరిక బేఖాతర్ శరవేగంగా ఏసీ క్యాంపస్ పనులు..
- ”నారాయణ” విద్యాసంస్థ యాజమాన్యం బరితెగింపు..
- బిల్డింగుకి “నో కమర్షియల్ పర్మిషన్.. స్కూలుకి నో పర్మిషన్..

- పర్మిషన్ లేని ఏ పాఠశాలల్లో..! అడ్మిషన్‌లు తీసుకోవద్దన్న దుండిగల్ విద్యాధికారి..
- బౌరంపేట్‌లో రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ యాక్టివిటీస్..
- భవనానికే అర్హతలేదంటే..! మధ్యలో అనుమతిలేని “హైస్కూల్” నిర్వహణ..

- అనుమతుల్లేని “నారాయణ హైస్కూల్‌లో” ఏసీ క్యాంపస్ పనులు..!
- శుక్రవారం సంబంధిత పాఠశాలని సందర్శించిన “దుండిగల్ ఎంఈఓ”..
- బోర్డుతీసేసి పాఠశాల మూసివేయాలని నిర్వాహకులకు “ఎంఈఓ” హెచ్చరిక..
- పేరెంట్స్ ఎవ్వరూ అడ్మిషన్‌లు చేయొద్దన్న దుండిగల్ విద్యాధికారి కృష్ణ..

- నిబంధనలు పాటించనట్లయితే.! చట్టాలు అమలు దేనికి..?
- అధికారుల అక్రమార్జనకు..? చట్టాలు అంటే అధికారిక ప్రభుత్వ పథకాలుగా భావించాలా?
- టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న దుండిగల్ మున్సిపల్ అధికారులు..
- అక్రమ కట్టడాలను రక్షించే దిశగా దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల ప్రయత్నం..?
- అనుమతుల్లేని కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సాహంచే విధంగా విద్యాశాఖ..?

-2లో

వార్తలు రాసిన పత్రికలపై అధికారులు విరుచుకు పడి బదనాం చేయడం కాదు.. అక్రమ కట్టడాల పట్ల స్థానిక అధికారుల తీరును జిల్లా ఉన్నతాధికారులు, లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ పరిశీలించాలి.. ప్రజా సేవకులుగా బాధ్యతగల అధికారులు..! అక్రమాలను ప్రోత్సహించడాన్ని ఏమంటారు..? పర్మిషన్‌లకు నిర్మాణాలకు పొంతన లేకపోయినా.! నిబంధనలు పాటించకుండా, ప్రమాదకర కట్టడాలు నిర్మిస్తుంటే.. అధికారుల చర్యలు, సిఫార్సుల వద్దనే స్తంభించి పోతున్నాయి..? టిజి-బిపాస్ చట్టం ఎందుకు..? ఎవరిని ఉద్ధరించడానికి..? ఈ కార్యాలయాలు..! అధికారులు పేరుకేనా..? ఇదిలా ఉండగా..! మరోవైపు అక్రమ కట్టడాల్లో అనుమతులు లేకుండా కార్పోరేట్ విద్యాసంస్థల నిర్వహణ దేనికి సంకేతం..? విద్యాధికారి హెచ్చరికను బేఖాతర్ చేస్తూ దర్జాగా ఏసీ క్యాంపస్ పనులు చేస్తున్నారంటే..! ఇదంతా అధికారుల అండ లేకుండా సాధ్యమేనా..?

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 11:**

ఎన్ఆర్ఎస్‌సి- హైడ్రా బృందంతో..




# ‘ఎన్ఆర్ఎస్‌సీ’తో - ‘హైడ్రా’ కీలక ఒప్పందం



ఎంఓయూలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ ప్రకాష్ సంతకాలు..

ఒప్పందంపై సంతకాలు చేస్తున్న హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్, ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 11:** ఓఆర్ఆర్ పరిధిలోని భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది.. ఎన్ఆర్ఎస్ సీతో, హైడ్రా కీలక ఒప్పందం కుదుర్చుకుంది.. ఎంఓయూపై ఇరు సంస్థల ముఖ్యులు శుక్రవారం సంతకం చేశారు..

**వివరాల్లోకి వెళ్ళితే..**


చెరువు ఎక్కడ ఉన్నది.. ఆ చెరువు యొక్క విస్తీర్ణం ఎంత..? కట్టుకాలువలు, నాలాల సమాచారంతో పాటు..! ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి స్పష్టమైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది.. ఈ క్రమంలో ఎన్ఆర్ఎస్ సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) తో హైడ్రా శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లకు సంబంధించిన హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా..! స్పష్టమైన సమాచారాన్ని అందించడమే హైడ్రా లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు.

-3లో

- ఇకపై భూముల వివరాలు సులభంగా తెలుసుకునేందుకు హైడ్రా కసరత్తు..
- నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకున్న హైడ్రా..
- చెరువులు, నాలాలు, కట్టుకాలువలు,సర్కార్ భూముల విస్తీర్ణం స్పష్టమైన హద్దులతో..
- చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌ల హద్దులకు అపోహలకు ఆస్కారం లేని సమాచారం..
- ఎన్ఆర్ఎస్‌సీతో కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయిగా నిలుస్తుంది..
- 1970 లోని సర్వే ఆఫ్ ఇండియా నిర్వహించిన టోపో షీట్లు..!
- కెడస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారం..
- ఎన్ఆర్ఎస్‌సి శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి..

జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రులు..

# నిరుద్యోగులు పోటెత్తడంతో స్వల్ప తోపులాట



- పెద్ద ఎత్తున తరలి వచ్చిన యువతీయువకులు
- హాలు లోపలకు వెళ్లే క్రమంలో తోపులాట
- జాబ్ మేళాలో 60 కంపెనీలు పాల్గొంటున్నాయన్న మంత్రులు

-3లో

# కేటీఆర్ తుస్సుమనిపించారు

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యం

- 48 గంటల్లో వివరాలు బయటపెడతానన్న కేటీఆర్ ఏమీ చేయలేదని విమర్శ
- ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నాడని ఆగ్రహం
- కేటీఆర్ భూములు కాజేయాలనుకున్నాడని ఆరోపణ




-3లో

# నారాయణా..! బోర్డు తీసేయ్... స్కూల్ మూసేయ్..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
దుండిగల్ మున్సిపాలిటీలో...
రెసిడెన్షియల్ పర్మిషన్‌తో..!
కమర్షియల్ కట్టడాలు..!


దుండిగల్ మున్సిపాలిటీలో.. రెసిడెన్షియల్ పర్మిషన్‌తో..! కమర్షియల్ కట్టడాలు..!
బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
NARAYANA HIGH SCHOOL
బౌరంపేట్ "నారాయణ హైస్కూల్‌కి"..!
అనుమతుల్లేవు..!


బౌరంపేట్ "నారాయణ హైస్కూల్‌కి"..! అనుమతుల్లేవు..!



అనుమతులతో పనిలేకుండా.. భవనంపై నారాయణ విద్యాసంస్థల లోగో..

**ఓవైపు భవన నిర్మాణ దారుడు జీవో నెం.168 అతిక్రమించి గదుల నిర్మాణం.. మరోవైపు రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ కార్యకలాపాలు.. దీనికి తోడు అనుమతులు తీసుకోకుండానే దర్జాగా అడ్మిషన్లు తీసుకోవడం గమనార్హం.. మరోవైపు అక్రమ భవనంలో, అనుమతుల్లేని ఏసీ క్యాంపస్‌కి శరవేగంగా పనులు చేపట్టడం, కార్పోరేట్ విద్యాసంస్థ యాజమాన్యం బరితెగింపు చర్యగా చెప్పవచ్చు.. సంబంధిత నారాయణ పాఠశాలను దుండిగల్ విద్యాధికారి కృష్ణ సీజ్ చేస్తామని చెప్పినప్పటికీ.. శుక్రవారం నాడు చివరి అవకాశంగా హెచ్చరికతో వదిలేసినప్పటికీ..! పనులు కొనసాగితే సీజ్ చేస్తామని ఆయన "పెన్ పవర్" ప్రతినిధితో ప్రస్తావించారు.**

- మొదటి పేజీ తరువాయి

బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతులతో నిర్మించిన.. భవనంలో, సెట్‌బ్యాకుల స్థలం ఆక్రమించి వాచ్‌మెన్ కోసం రూము నిర్మించాడు.. జీవో నెంబర్ 168 నిబంధనలకు విరుద్దంగా రూమును నిర్మించిన భవన నిర్మాణ దారుడు.. రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌ను కమర్షియల్ కార్యకలాపాల కోసం షెట్టర్లు నిర్మించి మరో తప్పిదం.. అదీ బెడిసి కొట్టడంతో..! ఏకంగా కార్పోరేట్ విద్యాసంస్థ "నారాయణ హైస్కూల్‌కి" అద్దెకు ఇచ్చాడు.. సదరు పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నుండి, ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అడ్మిషన్లు ప్రారంభించడం విశేషం.. "పెన్ పవర్" దినపత్రికలో అక్రమ భవన నిర్మాణంపై వరుస కథనాలు వచ్చినప్పటికీ..! అక్రమార్కులతో కుమ్మక్కై మున్సిపల్ అధికారులు మాత్రం, నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారు.. టిజి-బిపాస్ చట్టాన్ని చుట్టంగా మలుచుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.. టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం పతాక స్థాయికి చేరుకుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. దుండిగల్ మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏకఛత్రాదిపత్యం వహిస్తున్నారు.. టిజి-బిపాస్ చట్టాన్ని బుట్టదాఖలు చేసి, సిఫార్సుల నెపంతో భారీగా దండుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. అధికారుల చర్యల జాప్యంతో రెసిడెన్షియల్ భవనాన్ని కమర్షియల్ యాక్టివిటీస్ కోసం.. కార్పోరేట్ విద్యాసంస్థ "నారాయణ హైస్కూల్‌కి" అద్దెకు ఇచ్చారు..

## బోర్డు తీసేయండి.. స్కూల్‌ను మూసేయండి: దుండిగల్ ఎంఈఓ కృష్ణ..

నారాయణ యాజమాన్యం బరితెగింపుపై దుండిగల్ ఎంఈఓ కృష్ణ శుక్రవారం బౌరంపేట్ నారాయణ హైస్కూల్‌ను సందర్శించారు.. పాఠశాలలో ఏసీ క్యాంపస్ పనులు, శరవేగంగా జరుగుతున్న విషయాన్ని గమనించారు ఎంఈఓ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని గుర్తించారు.. వెంటనే పనులు నిలిపివేయాలని, పాఠశాల బోర్డును, తొలగించి మూసివేయాలని ఆయన ఆదేశించినట్లు "పెన్ పవర్" ప్రతినిధికి తెలిపారు.. నిబంధనలు పాటించని, రెసిడెన్షియల్ భవనంలో "నారాయణ హైస్కూల్‌కి" అడ్మిషన్లు తీసుకుంటున్న విషయంపై ఎంఈఓ హెచ్చరించారు.. పెన్ పవర్ ప్రతినిధితో ఎంఈఓ మాట్లాడుతూ

ఏడాది నుండి సంబంధిత నారాయణ ఏసీ క్యాంపస్‌ను పరిశీలించిన ఆయన విద్యాశాఖ నుండి తాము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని నిర్ధారించారు.. అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు గుర్తించిన దుండిగల్ విద్యాధికారి కృష్ణ.. అనుమతులు లేని పాఠశాలకు అడ్మిషన్లు ఇవ్వొద్దని, సూచించామని.. అదేవిధంగా నారాయణ పాఠశాల బోర్డును తొలగించి స్కూల్‌ను మూసేయాలని ఆదేశించినట్లు ఎంఈఓ కృష్ణ తెలిపారు..

# 'ఎన్ఆర్ఎస్సీ'తో- 'హైడ్రా' కీలక ఒప్పందం..



సంతకం చేసిన ఒప్పంద పత్రాలు అందజేసుకుంటున్న హైడ్రా కమిషనర్, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్..



## ఎన్ఆర్ఎస్ సీతో ఒప్పందం: దాని ఫలితాలు

విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది.. రిమోట్ సెన్సింగ్ అండ్ జిఐఎస్ సాంకేతికతను వినియోగించి, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి, ఎన్ఆర్ఎస్సీ సాంకేతిక మద్దతును హైడ్రాకి అందిస్తుంది.. భువన్ పోర్టల్‌లో ఉన్న టిసియుఆర్ పరిధిలో విపత్తు నిర్వహణ, నీటి వనరుల రక్షణకు సంబంధిత వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం "నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్" అందించడానికి సిద్ధంగా ఉంటుంది..

## తెలంగాణ కీర్తిప్రతిష్టలకు మైలురాయిగా ఈ ఒప్పందం..

చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి, ఇంత పెద్దయెత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ఆర్ఎస్ సీ డైరెక్టర్ డాక్టర్. ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరుగాంచిన గొప్ప నగరంగా చిరస్థాయిగా నిలుస్తుందని

ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ అన్నారు.. హైడ్రా చర్యలతోనే ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు..

## హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా..వైమానిక ఫోటోగ్రఫీ..

కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ %-% 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా టిసియుఆర్ ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు ఈ ఒప్పందంతో అందుబాటులోకి వస్తాయి.. హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ఆర్ఎస్సీ ద్వారా హైడ్రాకు అందుతాయని తెలిపారు.. ఉపగ్రహం, వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, ఆస్తి నిర్వహణ పర్యవేక్షణకు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ఆర్ఎస్సీ నుంచి అందుతుంది.. ఎన్ఆర్ఎస్సీకి చెందిన "నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్" (ఎన్‌డిఇఎం) వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది.. ఇది ఇంటిగ్రేటెడ్ ఏరో-స్పేస్ ఆధారిత విపత్తు డేటాను, ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది.. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతంతో పాటు జీహెచ్ఎంసి చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ఆర్ఎస్సీ - హైడ్రా సంయుక్తంగా కృషి చేస్తాయి.

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ స్థలాలు,పార్కులు, రహదారులు ఇలా ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ ఆర్ ఎస్ సీతో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు..

## కేటీఆర్ తుస్సుమనిపించారు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూముల వ్యవహారం వెనుక రూ. 10 వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల కుంభకోణాన్ని 48 గంటల్లో బయటపెడతానని సవాల్ చేసిన కేటీఆర్, ఇప్పటి వరకు చేసిందేమీ లేదని అన్నారు.కేటీఆర్ హైడ్రోజన్ బాంబు వేస్తే దాని వల్ల ఎన్ని ప్రాణాలు పోతాయో, దేశం ఎంత అల్లకల్లోలమవుతుందోనని ఆందోళన చెందామని, చివరకు ఉల్లిగడ్డ బాంబు కూడా వేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.బిల్లీరావుతో కలిసి ఈ భూములను కేటీఆర్ కాజేయాలనుకున్నారని ఆరోపించారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అసంతృప్తిని వెళ్లగక్కారని అన్నారు. ఎవరో ఒక ఎంపీ ఈ భూముల వ్యవహారం వెనుక ఉన్నాడని చెప్పిన కేటీఆర్, ఆ ఎంపీ పేరు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. తాను చెప్పాలనుకున్నది స్పష్టంగా చెప్పాలని, తెలంగాణ ప్రజలను గందరగోళానికి గురి చేయవద్దని సూచించారు.

## జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క.. నిరుద్యోగులు పోటెత్తడంతో స్వల్ప తోపులాట


**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా తరలివచ్చారు. రైల్వే స్టేషన్ సమీపంలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాలులో మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఈ ఉద్యోగ మేళాను ప్రారంభించారు. యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగార్థులు హాలు లోపలకి వెళ్లే క్రమంలో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఉద్యోగ మేళాలో 60 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కంపెనీల ద్వారా 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగానే

ఉద్యోగం వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగం అందరికీ రావడం కష్టమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కనీసం 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు.

### సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి సీతక్క భోజనం

మహబూబాబాద్ కొత్తగూడ మండలంలో మంత్రి సీతక్క పర్యటించారు. గుంజేడులోని శ్రీ ముసలమ్మ దేవాలయాన్ని సందర్శించి, దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గుంజేడు గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి ఆమె భోజనం చేశారు.

# పూలే విగ్రహ స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా హైదరాబాద్ అంబర్పేటలోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి నెక్లెస్ రోడ్డు మార్గం, ఐమాక్స్ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేసి విగ్రహ ఏర్పాటుకు అవసమైన ప్రణాళికను అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, , పలువురు ప్రజాప్రతినిధులు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# నయీం కేసులో దూకుడు పెంచిన ఈడీ

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలీసుల కాల్పుల్లో హతమయిన గ్యాంగ్ స్టర్ నయీం కేసులో ఈడీ దూకుడు పెంచింది. నయీంకు సంబంధించి 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడీ చర్యలు తీసుకుంటోంది. 35 ఆస్తులను నయీం కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈడీ గుర్తించింది. అక్రమంగా ఈ ఆస్తులను నయీం, తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడీ నిర్ధారించింది. 2022 మార్చిలో నయీం ఆస్తుల పై ఈడీ మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. నాటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో ఈసీఐఆర్ నమోదు చేసింది. దాంతో లో నయీం కుటుంబ సభ్యుల పేర్లను చేర్చించింది. భువనగిరిలోని క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రటరీ ప్రభాకర్ . నయీం పై ఫిర్యాదు చేసారు.

# పాతబస్తీలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్లోని పాత నగర ప్రాంతంలోని సయీదాబాద్ మెయిన్ రోడ్డులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన జరిగింది. దేశాన్ని రక్షించండి, ఎంక్లాబ్ జిందా బాద్, గో బ్యాక్ మోడీ, గో బ్యాక్ ఆర్ఎస్ఎస్ మరియు గో బ్యాక్ హిందుత్వ వంటి నినాదాలు చేస్తూ నిరసనకారులు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. స్థానిక నివాసితులు, సామాజిక కార్యకర్తలు మరియు మత పెద్దలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ బిల్లు వక్ఫ్ వ్యవస్థను బలహీనపరిచి మైనారిటీ ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్ర అని పాల్గొన్నవారు అన్నారు. నిరసన కొనసాగింది, పోలీసులు సంఘటన స్థలంలో మోహరించారు.

# వరుసగా 3 రోజుల బ్యాంక్స్ క్లోజ్.. ఎందుకంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలు నేటి కాలంలో చాలా పనులు రోజువారీ పూర్తి చేయటానికి బ్యాంకులపై ఆధారపడాల్సి వస్తున్న సంగతి తెలిసిందే. ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ చెల్లింపులు కొత్త పుంతలు తొక్కిన వేళ ఆర్థిక లావాదేవీల్లో బ్యాంకుల పాత్ర పెరిగింది. అయితే ప్రస్తుతం బ్యాంకులకు వరుస సెలవులు రావటంతో ప్రజలు తమ ముఖ్యమైన పనులను పూర్తి చేయటం కోసం అసలు బ్యాంకులు ఏఏ రోజుల్లో తెరచి ఉంటాయనే ముఖ్యమైన వివరాలను తెలుసుకోవాల్సి ఉంటుంది.

అయితే ఏప్రిల్ 12 నుంచి ఏప్రిల్ 14 వరకు వరుసగా మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి. రిజర్వు బ్యాంక్ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 12 రెండవ శనివారం, ఏప్రిల్ 13న ఆదివారం, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కారణంగా బ్యాంకులు సెలవులో ఉండనున్నాయని బ్యాంకుల సెలవుల క్యాలెండర్ ప్రకారం వెల్లడైంది.

అయితే ఏప్రిల్ 14 సోమవారం మహారాష్ట్ర, చండీగఢ్, అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, చత్తీస్గఢ్, మేఘాలయ, నాగాలాండ్, మధ్యప్రదేశ్ రాష్టాల్లో మాత్రం బ్యాంకులు సాధారణంగానే పనిచేయనున్నాయి. దీనికి తోడు ఈ నెలలో బ్యాంకులు సెలవులో ఉండే ఇతర రోజుల జాబితాను పరిశీలిస్తే..




ఏప్రిల్ 15- బెంగాల్, అసోం, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు

ఏప్రిల్ 16- అసోంలో బ్యాంక్స్ క్లోజ్

ఏప్రిల్ 18- గుడ్ ఫ్రైడే సందర్భంగా బ్యాంక్స్ హాలిడే

ఏప్రిల్ 21- గరియ పూజ కారణంగా బ్యాంకులకు సెలవు

ఏప్రిల్ 29- పరశురాం జయంతి కారణంగా బ్యాంకు హాలిడే

ఏప్రిల్ 30- అక్షయ తృతియా, బసవ జయంతి కారణంగా బ్యాంకులకు సెలవు

**డిజిటల్ సేవలు అందుబాటులోనే..**

బ్యాంకులు వివిధ కారణాల వల్ల సెలవులో ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదు. ఈ సమయంలో యూపీఐ చెల్లింపులు, ఏటీఎంలు, ఆన్ లైన్ బ్యాంకింగ్ వ్యవస్థలు ప్రజలకు అందుబాటులోనే ఉంటాయి. అయితే ఏదైనా రుణాలకు సంబంధించిన ముఖ్యమైన పనులను పూర్తి చేయాలనుకుంటే ఖాతాదారులు సెలవులకు అనుగుణంగా తమ దగ్గరలోని బ్యాంక్ శాఖను సంప్రదించటానికి ప్లాన్ చేసుకోవచం ఉత్తమం.

# ఆ స్కీములో రోజూ రూ.50 దాస్తే.. రూ.35 లక్షలు చేతికి, డబ్బులు 100% సేఫ్..

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో చాలా మంది ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా తమ డబ్బును పోస్టాఫీసుల్లో దాచుకుంటుంటారు. భారత ప్రభుత్వం చేత నిర్వహించబడుతున్న ఈ సంస్థ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త పొదుపు పథకాలను ప్రవేశపెడుతూనే ఉంటుంది. అయితే వాటిలో భారీగా ప్రజాధరణ పొందినదే గ్రామ సురక్ష యోజన అనే లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్. దీనిలో రాబడి కొంత తక్కువగానే ఉన్నప్పటికీ ప్రజలు పెట్టిన డబ్బు100 శాతం సురక్షితంగా ఉంటుంది. ఈ స్కీమ్ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల బీమా అవసరాలను తీర్చే లక్ష్యంతో 1995లో తీసుకురాబడింది. 19 ఏళ్ల నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండే వ్యక్తులు దీనిని ఉపయోగించుకోవటానికి అర్హులు. స్కీమ్ కింద రూ.10 వేల నుంచి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సమ్ అష్యూర్డ్ అందించబడుతోంది. ఇందులో గొప్ప విషయం ఏమిటంటే పాలసీదారులు తమ ప్రీమియం నెలవారీ, త్రైమాసికానికి ఒకసారి, అర్థసంవత్సరానికి ఒకసారి లేదా వార్షికంగా ఒకసారి చెల్లించవచ్చు.




ఎవరైనా వ్యక్తి ఈ స్కీమ్ కింద నెలకు రూ.వెయ్యి 515 చెల్లిస్తే వారు చివరికి రూ.35 లక్షల వరకు రాబడిని పొందవచ్చు. అంటే రోజుకు సంపాదించే దానిలో కనీసం రూ.50 దీనికోసం కేటాయించటం వల్ల అనుకోని సంఘటన జరిగినప్పుడు పాలసీదారుని కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించబడుతుంది. అయితే ఇంత మొత్తంలో రాబడిని అందుకోవాలంటే మీరు 19 ఏళ్ల వయస్సు నుంచి 55 ఏళ్లు వచ్చేవారు ప్రీమియం చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. 58 సంవత్సరాల వయస్సు వరకు ఈ పథకాన్ని తీసుకుంటే.. మీరు ప్రతి నెలా రూ.1,463 చెల్లించాల్సి ఉంటుంది. 60 ఏళ్ల వయస్సు వరకు అయితే ప్రతి నెలా రూ.1,411 చెల్లించాలి. 60 ఏళ్ల వయస్సు వరకు పెట్టుబడిపై రూ.34.60 లక్షల మెచ్యూరిటీ ప్రయోజనాన్ని పాలసీదారు అందుకుంటారు.పాలసీ మొత్తాన్ని 80 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత సదరు వ్యక్తికి అందిస్తారు. ఒకవేళ అతను మరణించినట్లయితే వారి నామినీకి చట్టప్రకారం ప్రయోజనాలు అందించబడతాయి. పాలసీని సరెండర్ చేయటానికి కనీసం మూడేళ్లు వేచి ఉండాల్సి ఉంటుంది. ఐదేళ్లలోపు సరెండర్ చేసే పాలసీలపై ఎలాంటి బోనస్ ప్రయోజనాలను పోస్టల్ డిపార్ట్మెంట్ అందించదు. చివరిగా ప్రతి వెయ్యి పెట్టుబడిపై రూ.60 బోనస్ అందించింది. ప్రీమియం చెల్లింపులకు వయస్సును 55, 58, 60 వరకు ఎంచుకునేందుకు అవకాశం ఉంది. అలాగే పాలసీ చెల్లింపులు నాలుగేళ్లు చేసిన తర్వాత దీనిపై రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది.

# ఏప్రిల్ 15 నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్స్ కొత్త టైమింగ్స్.. తెలుసుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో అనేక ప్రయాణ సౌకర్యాలు ఉన్నప్పటికీ సుదీర్ఘ దూరాలకు ప్రయాణాలు చేసేందుకు ఇప్పటికీ ప్రజలు ప్రభుత్వ రవాణా వ్యవస్థ అయిన భారతీయ రైల్వేలపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. తక్కువ ఖర్చుతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి కోసం ముందుగానే ప్రయాణానికి అనుగుణంగా చాలా మంది టికెట్స్ బుక్ చేసుకుంటుంటారు.



అయితే కొందరు మాత్రం ప్రయాణాల చివరి సమయంలో టిక్కెట్ల కోసం భారతీయ రైల్వేలు తీసుకొచ్చిన తత్కాల్ బుకింగ్ కోసం ప్రయత్నిస్తుంటారు. అయితే తాజాగా వీటికి సంబంధించిన బుకింగ్ టైమింగ్స్ విషయంలో రైల్వేలు కీలక మార్పులను ప్రకటించాయి. మారిన కొత్త బుకింగ్ సమయాలు ఏప్రిల్ 15 నుంచి అమలులోకి వస్తాయి.

ఏసీ క్లాస్ టిక్కెట్ల తత్కాల్ బుకింగ్ సమయం గతంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుండగా.. ప్రస్తుతం ఈ సమయాన్ని ఉదయం 11 గంటలకు మార్చబడింది. తత్కాల్ టిక్కెట్ కావాల్సి వారు ఒకరోజు ముందు వీటిని బుక్ చేసుకోవచ్చు. ఇదే క్రమంలో నాన్ ఏసీ స్లీపర్, 2ఎస్ టిక్కెట్ల కోసం గతంలో బుకింగ్ 11 గంటలకు తెరుచుకుంటుండగా.. ప్రస్తుతం దానిని మధ్యాహ్నం 12 గంటలకు మార్చారు. దీనిని కూడా ప్రయాణానికి ఒక్కరోజు ముందు బుక్ చేసుకోవటానికి అందుబాటులో ఉంచారు.

ఇదే క్రమంలో ప్రీమియం తత్కాల్ టిక్కెట్ల బుకింగ్ సమయంలో గతంలో ఉన్న ఉదయం 10 గంటలను ఏప్రిల్ 15 నుంచి ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మార్చారు. ఈ కేటిగిరీ కింద టిక్కెట్లను ప్రయాణానికి ఒక్కరోజు ముందు తీసుకోవటానికి అనుమతి ఉంది. ఇదే క్రమంలో కరెంట్ రిజర్వేషన్ గతంలో ఉన్నమాదిరిగానే రైలు ప్రయాణం ప్రారంభానికి 4 గంటల మునుపే కొనసాగించాలని రైల్వేలు నిర్ణయించాయి.

అయితే పైన పేర్కొన్న వివిధ తక్కాల్ టిక్కెట్లను గతంలో ఏజెంట్ల ద్వారా కూడా బుకింగ్ చేసుకుంటానికి అనుమతించగా ప్రస్తుతం చేసిన మార్పుల కింద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో ఇకపై ఏప్రిల్ 15, 2025 నుంచి అనుమతించరని వెల్లడైంది. అలాగే ఇదే సమయంలో ప్రయాణికులకు వేగవంతంగా బుకింగ్ చేసుకునేందుకు ఐఆర్సీటీసీ వెబ్‌సైట్ వేగవంతం చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఇది టిక్కెట్ బుక్కింగ్ కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించనుంది. బుకింగ్ కోసం ప్రయత్నించే ప్రయాణికులు కనీసం 10 నిమిషాల ముందు లాగిన్ కావటం ముఖ్యం.

# బహుజన సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప మహానీయుడు మహాత్మా పూలే

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.

సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.మహానీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహానీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహానీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహానీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం, పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.

ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని, గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు.కానీ ఈనాడు తమ ఆకలి, హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని, ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించకుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తుంటే తమ గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి తెలియకుండా పాలన చేస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ద్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆకలి తీర్చడం కోసం అంబేద్కర్ అందించిన ఓ%

# సిఐడి విచారణకు హాజరైన జోగి రమేష్

**హైదరాబాద్ పెన్ పవర్:**
మాజీ మంత్రి జోగి రమేష్ శుక్రవారం సిఐడి విచారణకు హాజరైయ్యారు. చంద్రబాబు ఇంటిపై దాడి కేసు విచారణలో భాగంగా, పెనమలూరు సిఐడి కార్యాలయం ఆఫీసుకు చేరుకున్నారు. గంటకు పైగా అయనను సిఐడి అధికారులు విచారించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్నారు కాబట్టి కేసులు పెట్టి భయపెడుదామని అనుకుంటున్నారేమో.. భయపడను. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది మా మీద కేసులు పెట్టడానికి కాదు. ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించారు. మంచి పరిపాలన అందించండి ప్రజలకు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అబద్ధపు హామీలు ఇచ్చారు, ప్రజల్ని మోసం చేశారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మిమ్మల్ని గమనిస్తున్నారని అన్నారు.

మా మీద కేసులు, పైశాచిక ఆనందం పొందాలని చూసి.. ఎన్నాళు ఆనందపడతారు..? మీరు అధికారంలోకి వచ్చి..ఇసుక దోపిడీకి, ల్యాండ్ కబ్జాలు చేస్తూ మీరు చేసే అక్రమాలు చూస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారు" అన్నారు

# జ్యోతి బా పూలే దార్శనికత కలిగిన సామాజిక సంస్కర్త.

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షతను, మహిళా విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ఆయన సేవలను మననం చేసుకున్నారు.ఆయన తన జీవితాన్ని విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభ్యున్నతి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారుసమాజాన్ని పీడిస్తున్న చెడులపై పోరాడటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయస్సులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావుపూలేకు అందజేశారని ఎమ్మెల్యే వివరించారు. జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు.

# సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని %దీ=చా% నేత కవిత అన్నారు. ఉమ్మడి ఏపీలోనే దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీ పాస్ చేసిన బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. 42% రిజర్వేషన్ల సాధన యుద్ధం ఇక్కడ ఆగదని.. ఢిల్లీ వరకు వెళుందని చెప్పారు.

# నేతన్నలు.. రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం. అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు

నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్స్ పోర్ట్, యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.**

నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు.

ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.

చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు.

ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందని అన్నారు.

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.

బీసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైట్ అవుట్ అలవెన్స్ రూ.400 ఇవ్వాలి..

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ , డిపో కార్యదర్శి వై డియర్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నందికొట్కూరు ఆర్టీసీ డిపో లో 50 మంది ఆర్టీసీ కార్మికులు 38 డిమాండ్లతో వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ , వై డియర్ స్వామి ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . కార్మికులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుదాస్, రత్నం జనార్ధన్ , కుమార్ , విజయుడు,

# ఒంటిమిట్ట లో టీటీడీ పారిశుధ్య శాఖ సేవలు బేష్...




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్ర అయోధ్య, ఏకశిలా నగరం అయినా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది ఈ నేపద్యంలో "క్లీన్లి నెస్ ఇస్ నెక్స్ట్ టు గాడ్లి నెస్ "అంటే పరిశుభ్రత దైవత్వం తర్వాత స్థానంలో ఉంటుందని అర్థం.ఈ వాక్యాన్ని జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ వాక్యాన్ని నిజం చేస్తూ టిటిడి పారిశుధ్య శాఖ వారు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మం కార్యాచరణలో టిటిడి హెల్త్ ఆఫీసర్ బి సునీల్ కుమార్ హెల్త్ యూనిట్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి తమదైన శైలిలో ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు పారిశుధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య శాఖ వారు తమ సేవలను అందిస్తున్నారు.పురవీధులను, వాహనాలు ఊరేగే మాడవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు పాటుపడ్డారు. ఈ మహాక్రతువులో దాదాపుగా 3500 మంది పారిశుధ్య కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా దాదాపుగా 60 వేల మంది భక్తులు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన 147 గ్యాలరీలలో, 11 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన షెడ్లలో అన్న ప్రసాదాలను వాటర్ బాటిళ్ల ను అందిస్తారు. ఆ అన్నప్రసాదాలు స్వీకరించిన తర్వాత వచ్చే చెత్తను అలాగే కాళీ వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు ఏరి వేయడానికి పారిశుధ్య కార్మికులు ఎల్లవేళలా నిమగ్నమై ఉంటారు.. అధిక సంఖ్యలో భక్తులు గుమ్మి గూడె చోట ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్లను జల్లి, ఫినాయిల్ ను పిచికారి చేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముఖ్యపాత్ర పోషించారు. పారిశుద్ధ్యనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. గతంలో కంటే ఈసారి పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని భక్తులందరూ టిటిడి పారిశుద్ధ శాఖ సేవలు బేష్ బేష్ అంటున్నారు.

# పేదల కు మూడు రంగుల కార్డులు:

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమేమేం సన్న బియ్యం ఇస్తున్నాం మంత్రి ఉత్తమ్‌దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వర్గాల బీపీఎల్, కు మూడు రంగుల కార్డులు, ఎగువన ఉండేవారి ఏపీఎల్, కి ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

కార్డుల ముద్రణ కోసం టెండర్లు పిలిచామని, త్వరలోనే కొత్త కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని అన్నారు. చేశారు. కేంద్రం మనిషికి 5 కిలోల దొడ్డు బియ్యం ఇస్తుండగా.. తాము 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం ఇవ్వడానికి రూ.10,600 కోట్లు ఖర్చుకాగా, 3.10 కోట్ల మందికి సన్న బియ్యం కోసం రూ.13 వేల కోట్లను వెచ్చించనున్నామని ప్రకటించారు. గురువారం జల సౌధ నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కెట్‌లో రూ.40కి కిలో సన్న బియ్యం కొనుగోలు చేసి, పేదలకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన బియ్యం 80–90 శాతం దాకా పక్కదారి పట్టిందని.. ప్రస్తుతం ఇస్తున్న బియ్యం వంద శాతం సద్వినియోగం అవుతుందని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇక ఏ రాష్ట్రంలో పండనంత వరి ప్రస్తుతం రాష్ట్రంలో పండుతోందని. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో, ఉమ్మడి ఏపీలో కూడా ఈ స్థాయిలో ఉత్పత్తి రాలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వడ్ల సేకరణ కోసం 8,209 కేంద్రాలు పెట్టాలని



నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటిదాకా 2,573 కేంద్రాలు తెరిచామని వెల్లడించారు. ధాన్యంలో తేమ 17 శాతం పైన ఉంటే కొనుగోలు చేయబోమని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది సన్నబియ్యం పంపిణీ కోసం 30 లక్షల టన్నుల ధాన్యం సిద్ధంగా ఉంచామని ఉత్తమ్ ప్రకటించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 90 లక్షల మందికి తెల్లకార్డులు ఉండగా పదేళ్లలో కొన్ని రద్దు కాగా, కొత్తగా ఇచ్చింది 49 వేల కార్డులేనని చెప్పారు. ప్రస్తుతం 2.81 కోట్ల మందికి సన్నం బియ్యం అందుతుండగా, కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయితే ఆ సంఖ్య 3.10 కోట్ల మందికి చేరే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వనందున హైదరాబాద్‌లో సన్న బియ్యం ఇవ్వడం లేదని, ఎన్నికలు పూర్తి కాగానే ఇస్తామని తెలిపారు.

**పూర్వ వైభవం తెస్తా: ఉత్తమ్**

వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వాలంతరి,కి పూర్వ వైభవం తీసుకువస్తానని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరిని ఆయన సందర్శించారు. ఈ నెల 14న సీఎం రేవంత్‌రె డ్డి చేతుల మీదుగా 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు జేటీవో, 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల ఏఈ,కు నియామక పత్రాలు అందించే కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఉత్తమ్ ఏర్పాట్లను పరిశీలించారు.

# సర్కారు సన్న బియ్యం ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

తగ్గుముఖం పడుతున్న ధరలు.

గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం



తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు.

రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి. ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

తగ్గిన సన్న రకం బియ్యం:

ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## ధాన్యం తడవకపోవడంతో ఊపిరి పీల్చుకున్న రైతులు



**నల్గొండ: పెన్ పవర్:**గురువారం సాయంత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పలుచోట్ల ఈదురు గాలులు బలంగా వీయడంతో.. మామిడి కాయలు రాలిపోయి పంట దెబ్బతింది. అక్కడక్కడ చిరుజల్లులుతో కూడిన వర్షం పడడంతో.. ఐకెపి, పీఏసిఎస్ కేంద్రాల్లో ధాన్యం రాశులను పోసిన రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఎక్కడ అకాల వర్షం కురిసి, ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పోతుందేమోనని రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టపు శాత్తు అక్కడక్కడ చిరుజల్లులు మాత్రమే పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## కుటుంబ గొడవలతో దంపతుల ఆత్మహత్య

**యాదాద్రి–భువనగిరి పెన్ పవర్:** రామన్నపేట (మం) నిదానపల్లి గ్రామంలో విషాదంనెలకొంది. జినుకల కావ్య అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణాన్ని తట్టుకోలేక భర్త ఆంజనేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ గొడవ నేపథ్యంలోనే ఘటన జరిగింది.

## రైతులను ముంచిన ఆకాల వర్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నిన్న సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకూ భారీ గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. పలుచోట్ల అన్నదాతలను కంటిమీద కునుకు లేకుండా చేసింది. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మోత్కూరు, గుండాల ప్రాంతాల్లోని వ్యవసాయం మార్కెట్లలో ఆరబోసిన వరి ధాన్యం, అకాల వర్షానికి తడిసి ముద్దయింది. కొన్నిచోట్ల ధాన్యం వరదలో కొట్టుకపోయింది. మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, నాగారం, సంస్థాన్ నారాయణపురం పరిధిలోని ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో వరి ధాన్యం తడిసింది. మరో నాలుగు, ఐదు రోజుల్లో తూకం వేయాల్సిన వరి ధాన్యం.. కళ్ళముందే తడిసి ముద్దవ్వడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు......

## అమెరికాలో ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సెంటర్ ను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా దేశ పర్యటనలో ఉన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఆరెంజ్ కౌంటీలోని శాంటా అనా ప్రాంతంలో కాలిఫోర్నియా డిపార్ట్మెంట్ ఆఫ్ ట్రాన్స్పోర్టేషన్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సెంటర్ను సందర్శించారు. ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థలను గురించి వారు అవలంబిస్తున్న విడివిధానాలను అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో రహదారి భద్రత మరియు ట్రాఫిక్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కాలిఫోర్నియాలో అవలభింస్తున్న టెక్నాలజీ

## బాసర ట్రిపుల్ ఐటీ లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

### అదనపు బాధ్యతలకు ముకుమ్మడి రాజీనామా

**నిర్మల్ పెన్ పవర్:** బాసర ట్రిపుల్ ఐటీ లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసరల్ఉ నిరసనకు దిగారు. బాసర ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు విధులను సుమారు 73 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు బహిష్కరించి భైఠాయించారు. గురువారం హైదరాబాదులో హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ముట్టడికి యత్నించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంపై నిరసన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 ని వెంటనే రద్దు చేయాలని, గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్న తమను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరుతూ ఆందోళనకు దిగారు. తమ న్యాయపరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే బాసర త్రిపుల్ ఐటీని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

## ఆడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలు

### సురక్షితంగా గ్రామానికి చేర్చిన పోలీసులు

**నిర్మల్: పెన్ పవర్:**తునికాకు సేకరణకు వెళ్లిన నలుగురు మహిళలు తప్పిపోయని ఘటన మామడ మండలంలో జరిగింది. తునికాకు సేకరించేందుకు కప్పనపెల్లి గ్రామ మహిళలు గురువారం వెళ్లారు. వాళ్లంతా కనిపించకుండా పోవడంతో ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా రంగంలోకి దిగి సాంకేతిక సహాయంతో భీమన్న గుట్టపై మహిళలు ఉన్నట్లు గుర్తించారు. హిళలను సురక్షితంగా గ్రామానికి తరలించారు. మహిళలను కాపాడటంలో శ్రమించిన పోలీసు బృందాలను ఎస్పి అభినందించారు. మహిళలను రక్షించిన ఎస్పీకి, పోలీసు సిబ్బందికి గ్రామస్థులు పూలతో స్వాగతం పలికారు.

## సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం రేగింది...

అఫెరల్ పార్కులో టెక్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో అధికారులు ప్రోటోకాల్ పట్టించుకోలేదు. వేదికపై ఏర్పాటు చేసిన ప్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ పేరు లేకపోవడంతో విమర్శలు వచ్చాయి. మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ రాకముందే అధికారులు వేదికపై ఉన్న ప్లెక్సీని తొలగించారు. హడావిడిగా ప్లెక్సీ తొలగింపుతో ప్లెక్సీ చినిగిపోయింది. ప్లెక్సీ లో స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పోటో లేకపోవడాన్ని గుర్తించి అధికారులు తొలగించారు. కావాలనే ఎమ్మెల్యే ఫోటో పెట్టలేదని బిఆర్ఎస్ విమర్శలు గుప్పించింది.

## జిల్లాలో నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ: పెన్ పవర్:**నల్లగొండ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో దృష్టిలోపెట్టుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిదే జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు.

# కుటుంబ ప్రయోజనాలకే వారి ప్రాధాన్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రతిపక్షాలను తీవ్ర స్థాయిలో తూర్పారపడుతూ అధికారం కోసం వెంపర్లాడే వారి దృష్టి తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించుకోవడంపైనే ఉంటుందని, కానీ తన ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధి ధ్యేయంతో కృషి చేస్తుంటుందని చెప్పారు. వారణాసిలో రూ. 3880 కోట్లు విలువ చేసే 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'దేశ సేవలో మాకు మార్గం చూపే మంత్రం ఎల్లప్పుడూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. ఇదే స్ఫూర్తితో మేము ప్రతి పౌరుని పరిస్థితి మెరుగుదల కోసం ముందుకు సాగుతూనే ఉంటాం' అని ఉద్ఘాటించారు. ఇందుకు విరుద్ధంగా అధికార లాలస ఉన్నవారు రేయింబవళ్లు రాజకీయ క్రీడలు ఆడుతుంటారని, జాతీయ ప్రయోజనాల దృష్టితో కాకుండా కుటుంబ ఆధారిత మద్దతు, కుటుంబం కేంద్రంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించి వారు సాగుతుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతూ, 'అధికారం కైవసం కోసం రాత్రింబవళ్లు ఆటలు ఆడుతుండేవారి సూత్రం 'పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ (కుటుంబ మద్దతు, కుటుంబ వికాసం)' అని ఆరోపించారు. భోజ్‌పురిలో ప్రజలకు శుభాకాంక్షలతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ దళిత సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. సాంఘిక సమానత్వానికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని మోడీ గుర్తు చేశారు. సర్వతోముఖాభివృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ, 'కొత్త శక్తితో వారి సిద్ధాంతాలను మేము ముందుకు తీసుకువెళుతున్నాం' అని ఆయన చెప్పారు. తన నియోజకవర్గంలో కనిపించిన అభివృద్ధి గురించి మోడీ వివరిస్తూ, లోగడ పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాల లోటు ఉండేదని, కాని ఇప్పుడు కాశీ ఆరోగ్య రాజధానిగా మారుతోందని చెప్పారు. 'దాదాపు 10, 11 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో వైద్య చికిత్స పొందడంలో సమస్యలు ఉంటుండేవి. ఇప్పుడు మన కాశీ ఆరోగ్య రాజధానిగా కూడా రూపుదిద్దుకుంటోంది. ఢిల్లీ, ముంబయికి చెందిన పెద్ద ఆసుపత్రులు ఇప్పుడు ఈ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులోకి రావడమే కాకుండా రోగుల పట్ల మర్యాద కూడా పాటిస్తున్నాయి' అని మోడీ వారణాసిలో పలు ప్రముఖ ఆసుపత్రుల శాఖల ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ చెప్పారు. గత దశాబ్దంలో నగర పరివర్తన ప్రస్థానాన్ని మోడీ ప్రధానంగా ప్రస్తావిస్తూ, 'గడచిన పది సంవత్సరాల్లో బెనారస్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. కాశీ సదా తన వారసత్వాన్ని పరిరక్షించుకుని, సముజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పుడు కాశీ కేవలం ప్రాచీనమైనది కాదు, కానీ నా కాశీ ప్రగతిశీలకమైనది' అని పేర్కొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కృషి గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ఈరోజు కాశీ పూర్వాంచల్ వికాస రథాన్ని నడుపుతోంది' అని చెప్పారు. 'ఇప్పుడు భారత్ అభివృద్ధి, వారసత్వ సంపద కలగలిపి ముందుకు సాగుతోంది, మన కాశీఇందుకు అత్యుత్తమ నమూనా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఆత్మ ఈ విభిన్నతలోనే వసిస్తుంటుంది, కాశీ దీని అత్యంత రమణీయ దృశ్యం' అని ఆయన అన్నారు. జాతీయ సమైక్యతను పటిష్ఠం చేయడానికి దోహదం చేసే కాశీ తమిళ్ సంగమం వంటి పథకాల గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆర్థిక రంగంలో ఉత్తర ప్రదేశ్ పరివర్తనను ప్రధాని మోడీ ప్రధానంగా ప్రస్తావించారు. 'ఉత్తర ప్రదేశ్ ఇక ఎంత మాత్రం అవకాశాల ప్రదేశం కాదు. అది ఇప్పుడు సత్తా ఉన్న, దృఢ సంకల్పం ఉన్న భూమి కూడా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ తయారీ' ఉత్పత్తులు ప్రపంచ గుర్తింపు ఎలా పొందుతున్నాయో ఆయన వివరించారు. 'ఇప్పుడు యుపి సమస్త దేశానికి జియో ట్యాగింగ్‌లో నంబర్ వన్. అంటే మన సంస్కృతి, మన విషయాలు, మన నైపుణ్యాలు శీఘ్రంగా అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్నాయని అర్థం' అని ఆయన తెలిపారు. వారణాసి, పరిసర జిల్లాలకు చెందిన డజన్ల కొద్దీ ఉత్పత్తులు జిఐ ట్యాగ్‌లు పొందాయని, వాటిలో నగరానికి చెందిన ప్రసిద్ధ తబలా, షెహనానయి, కుడ్య చిత్రాలు, ఎర్ర పేడా, బర్ఫీ వంటివి కూడా ఉన్నాయని మోడీ తెలియజేశారు. 2036 ఒలింపిక్స్‌ను భారత్‌లోనే నిర్వహించేలా చూసేందుకు తన ప్రభుత్వం పాటుపడుతోందని కూడా మోడీ తెలిపారు. భవిష్యత్తులోకి పురోగమిస్తూనే కాశీ పురాతన ఆత్మను పరిరక్షించాలన్న పిలుపుతో తన ప్రసంగాన్ని మోడీ ముగించారు. మోడీ శంకుస్థాపన చేసిన పథకాల్లో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేసుకున్నవీ ఉన్నాయి. వాటిలో 130 మంచినీటి ప్రాజెక్టులు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలియజేశారు. ప్రధాని రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్స్, పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్‌కు, నాలుగు గ్రామీణ రోడ్లకు కూడా ప్రారంభోత్సవం చేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో ఉన్నారు.

# భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్

- ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి..
- ఎన్‌హెచ్‌ల భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- ఆర్ఆర్ఆర్, ఎన్‌హెచ్‌లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం... ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు.. ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ముఖ్య ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.